విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ నిర్ణయం విరమించుకోవాలి

- ప్రధాని మోడీ భహిరంగంగా ప్రకటించాలి

- వామపక్షాల డిమాండ్

విశాలాంధ్ర – అరసవల్లి : విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేసే ఆలోచన విరమించుకుని, అమ్మడం లేదని విశాఖపట్నం సభలో ప్రధాని మోడీ ప్రకటించాలి అని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. అటు దేశ ప్రజలను, ఇటు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ప్రధాని మోడీ విశాఖ పర్యటనకు నిరసనగా రెండు రోజులు నల్ల జండాలు, బ్యాడ్జీ లతో నిరసనలకు వామపక్షాలు ఇచ్చిన పిలుపులో బాగంగా శుక్రవారం సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, సీపీ ఎమ్ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు,ల అధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి, గోవిందరావు లు మాట్లాడుతూ దేశ ప్రజలను మోడీ మోసం చేస్తున్నారు అని, మోడీ పాలనలో దేశం లోని అన్ని రంగాలు కుదేలు అయ్యాయి అన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత రాష్ట్రానికి కల్పించాల్సిన ప్రత్యేక హెూదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నష్టాలు పేరుతో ప్రవేట్ పరం చెయ్యాలని చూస్తున్నారు అని, దీన్ని రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరే కిస్తున్నారు అని మోడీ వైజాగ్ సభలో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చెయ్యటం లేదని ప్రకటించి, రాష్ట్ర విభజన హామీలు కూడా అమలు చేస్తున్నట్లు ప్రకటించాలన్నారు. మోడీ ఇన్ని విధాలుగా రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం పెద్దలు మోడీ సభకు జన సమీకరణం చెయ్యటం సిగ్గు చేటు అన్నారు. రాజకీయ లబ్ది కోసం ప్రజల మనోభావాలను పట్టించు కాకుండా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మోడీకి తాకట్టు పెట్టే విధానాలను రాష్ట్ర రాజకీయ పార్టీలు మానుకోవాలి అని హెచ్చరించారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సంగటితం చేసి ఉధ్రుత పోరాటాలు చేస్తాం అని అన్నారు. ఈ నిరసన లో సీపీఎమ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ. కృష్ణమూర్తి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ సలహా దారు చిక్కాల గోవింద రావు, సీపీఐ శ్రీకాకు ళం నగర కార్యదర్శి డోల శంకర రావు, డీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బలగ రామా రావు, సీపీఐ నాయకులు పి.అప్పారావు, ఎమ్ భాస్కరరావు , జమ్మాన రామారావు, ఐఎఫ్ టీ యు నాయ కులు ఎన్. నీలం రాజు, సీపీ ఎం నాయకులు తిరుపతి రావు, మోహన రావు,

తేజేశ్వరరావు, లక్ష్మి, వివిధ ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి : రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తూ ప్రత్యేక హెూదా, విభజన హామీలను అమలు చేయకుండా విశాఖ వస్తున్న ప్రధాని మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ కంచిలిలో వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కంచిలి రైల్వే స్టేషన్ వద్ద నల్ల బ్యాడ్జీలతో మోడీ గో బాక్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) జిలా కార్యవర్గ సభ్యులు సాలీనా నారాయణస్వామి, సీపీఎం నాయకులు కప్ప గోపి, సీపీఐ మండల కార్యదర్శి జాజిమొగ్గల తరణి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అయినింటి లోకనాధం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర – కాశీబుగ్గ : ఈ నెల 8,9,10 తేదీల్లో శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపికలో పలాస ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఖోఖో 14 సంవత్సరాల విభాగానికి ఎం.ఉమా మహేష్, టెన్నికాయిట్ బాలబాలికలకు బి.సిద్దార్థ, టి.వెంకటేష్, కె.లోకనాధం, ఎ.షర్మిల, వై.వరలక్ష్మీ, కబాడ్డీలలో ఎస్.ప్రేసిత, 17 సంవ త్సరాల విభాగంలో టెన్నికాయిట్‌లో కె.ప్రవీణ్ కుమార్, ఎల్.రాజు, యు.దీపిక, కె.సుస్మిత, ఎం.సు శ్మితలు ఎంపిక య్యారని ప్రధానోపాధ్యాయులు దల్లి తులసీరావు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకరరావులను అభినందించారు.

జిల్లా స్థాయి క్రీడల్లో మందస విద్యార్థుల హవా

విశాలాంధ్ర – మందస : ఈ నెల 8,9,10 తేదీల్లో శ్రీకాకుళం ఆర్ట్స్ కళా శాలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మందస విద్యార్థులు తమ సత్తా చాటారు. సాఫ్ట్‌బాల్, అండర్ 14 విభాగంలో టి.ప్రవీణ్, బి.పవన్, టి.జగన్ సాహు, టి.షణ్ముఖ, ఎం.యశ్వంత్, అండర్ 17 విభాగంలో టి.నిఖిల్, ఎస్.మణికంఠ, టి.దీపిక, కె.శ్రీవనిత, బేస్ బాల్ అండర్ 14 విభాగంలో టి.ప్రవీణ్, పి.శ్రీవినయ్, శివాని పండా, కె.మౌనిక, బి.హర్షిత, కె.దీక్షిత, జె.కావ్య, డి.నదియా, అండర్ 17 విభాగంలో ఎస్.విశ్వమిత్రలు ఎంపిక య్యారు. దీనికి ప్రధానో పాధ్యాయులు ఎం.భాస్కరరావు, పి.డిలు కార్తీకేశ్వర రావు, రవికుమార్ అభినందించారు.

విద్యార్థులకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర – భామిని : రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన జిల్లా స్థాయి ఆటలు పోటీలో భామిని మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి పోటీలకు 10 మంది ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యా ర్థులకు, పిడిలకు అభినందన కార్యక్రమం శుక్రవారం పాఠశాల అవరణంలో కబడ్డీ అండర్ 17 విభాగంలో బి లక్ష్మి బి. ఆధమ్మ .అండర్ 14 విభాగంలో బి. భావన. బాక్సింగ్ అండర్ 17 విభాగంలో కే.మహాలక్ష్మి కే. జస్వంత్. అండర్ 14 విభా గంలో ఏ.జస్వంత్ టీ. సాయి నిశాంత్. క్రికెట్ అండర్ 14 విభాగంలో పీ.దీక్షిత ఏ.శృతి అండర్ 17 విభాగంలో బి. ప్రశాంత్ విద్యార్థులకు, ఫిజికల్ డైరెక్టర్ జీ.శివరాం ప్రసాద్‌లకు ఆయన, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర – కొత్తూరు : రికార్డుల నిర్వహణ బాగు లేదు, ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఏకారూప దుస్తులు కొందరు సిబ్బంది ధరించక పోవడంతో సీతంపేట ఐటీడీఏ పీవో నవ్య కొత్తూరు-2, కర్లెమ్మ సచివాలయాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల ను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదు ఇలా అయితే చర్యలు తప్పవని హెచ్చు రించారు. ఇక నుండైన రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఏక రూప దుస్తుల ను సచివాలయ సిబ్బంది విధి ధరించాలని పీవో ఆదేశించారు. కొత్తూరు అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లల ఎత్తువుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోాలని సూచించారు. వెంట కొత్తూరు ఐవో పిఆర్డీ కృష్ణారావు ఉన్నారు.

'పేదలకు కన్నీళ్ళు' విజయవంతం చేయాలి

విశాలాంధ్ర – ఇచ్ఛాపురం : ప్రజల పక్షాన గొంతెత్తే తమ పార్టీ అధినేత సూచనలతో జనసైన్యం ముందుకు కదులు తుందని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు అన్నారు. పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధన, రాష్ట్ర మత్స్యకా విభాగ కార్యదర్శి నాగుల హరి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతు 12, 13, 14 తేదీల్లో జగనన్న ఇళు ్ళ..పేదలకు కన్నీళ్ళు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహి స్తున్నామని తెలిపారు. పేదలకు ఇళ్ళను ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడంతో పాటు లోపాలు గుర్తించేందుకు సామాజిక కార్యక్రమానికి పూనుకుంటున్నామని అన్నారు. జగనన్న కాలనీలు టిడ్కో గృహాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వ్యవహారంలో అవక తవకలు జరిగాయని, ఇళ్ళ నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులన దారి మళ్ళించారని, జగనన్న కాలనీల పేరుతో పేదలకు పాలకులు పెడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ఆవశ్యకతను స్థానికులు గమనించి, తమకు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

విభజన హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర – పలాస : సీఎం జగన్ మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక హెూదా విభజన హామీలు, వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించమని మోడీతో ప్రకటన చేయించాలని వామ పక్షాలు డిమాండ్ చేశాయి. ఆంధ్రప్రదేశ్ కు తీరని అన్యాయం చేసిన మోడీ వైజాగ్ ప్రర్యటనకు రావడాన్ని నిరసిస్తూ కాశీబుగ్గ బస్టాండు దగ్గర నిరసన కార్యక్రమం చేశారు. మోడీ గో బ్యాంకు అంటూ నినాదాలు ఇస్తూ రాస్తా రోకోను చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు చాపర సుందర్ లాల్, నెయ్యిల గణపతి, తామాడ సన్యాసిరావు, వంకల మాధవరావులు మాట్లాడుతూ ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తూ, రైల్వే జోన్, విబజన హామీలు పోలవరం నిధులు ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఏ మోహం పెట్టుకొని ప్రర్యటిస్తారని ప్రశ్నించారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఏన్నికలలో ప్రత్యేక హెూదా విభజన హామీలు పోరాడి సాదిస్తానని చెప్పి మోడీ పర్యటనకు జనాలను సమీకరించి వారి దగ్గర మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా సరే ప్రధానితో ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన హక్కులు బహిరంగంగా ప్రజల ముందు ఒప్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బి.ఓంకార్, గోపి, సిహెచ్.రవి, వై.మురళి దుశ్యంత్, దుర్యోధన, పురుషోత్తం పాల్గొన్నారు.

ఘనంగా ఆజాద్ 135వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర – శ్రీకాకుళం : భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ముఖ్యులని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యా ది ం మరియు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలు శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం అజాద్ స్వాతంత్ర్య సమర యోధుల్లో ముఖ్యులని, డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులుగా పని చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, మైనారిటీ సంక్షేమ శాఖాధికారి లక్ష్మి, శంకర్రావు, వర్క్ బోర్డ్ ఇన్ స్పెక్టర్లు సాదిక్, రియోబ్, ముస్లిం మత పెద్దలు మహిబుల్లా ఖాన్, రఫీ, క్రైస్తవ మత పెద్దలు జీవన్, పాస్టర్ లోపింటి ప్రకాష్ రావు, ప్రేమ్ కుమార్, ఎలీషా, శ్రీమతి సారా, సలీం బాబు, సిద్దు, ఎంఏ.బేగ్, అసదుల్లా, ఎండి సలీం పాల్గొన్నారు.

'లయన్స్' ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర – నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వ హించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ పోటీల్లో మండలంలోని 12 పాఠశాలలకు చెందిన 246 మంది విద్యార్థులు పాల్గొని, చిత్రలేఖనంలో తమ ప్రతిభ కన బర్చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు, బోయిన బాలకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ శాంతిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ యేటా నిర్వహించిన ఈ చిత్ర లేఖనం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఈ నెల 14వ తేదీన జరిగే బాలల దినోత్సవం సంధర్భంగా బహుమతి ప్రధానం జరుగు తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి, సాయి శ్రీనివాస్ శర్మ, ప్రతినిధులు, వైశ్యరాజు నాగరాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎంపీపీ

విశాలాంధ్ర – సోంపేట : వ్యవసాయ సమస్యలను ప్రభుత్వపరంగా పరిష్కరించే దిశగా కృషి చేద్దామని ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు పిలుపునిచ్చారు. మండల వ్యవసాయ సలహా సంఘ సమావేశం శుక్రవారం సోంపేటలో జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కర్రి కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రబీలో ఆరుతడి పంటలో పొద్దు తిరుగుడు, మొదలైన వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఎక్కువ ఎత్తుకు మందులు పిచికారి చేసే పంపులు తెప్పించుటకు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎఓ బి.నర్సింహమూర్తి, సభ్యులు బట్టి మాధవరావు, తోట ఢిల్లీరావు, లింగం జానకిరావు, కర్రి సత్యం, డి.శంకర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించండి : జేసీ నవీన్‌కుమార్

విశాలాంధ్ర – సంతబొమ్మాళి : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యం, ప్రభుత్వ పరంగా కొనుగోలుపై, అధికారులు దృష్టి సారించాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం సంతబొమ్మాళిలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసి, ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది మేరుగు అప్పారావు, పీఏసీఎస్ ఛైర్మన్ కెల్లి జగన్నాయకు లు, సంతబొమ్మాళి సర్పంచ్ కలింగపట్నం లక్ష్మీ అప్పారావు, ఎంపిటిసి దూబ లక్ష్మీ వేణుగోపాల్, తహశీల్దార్ చాలమయ్య, ఎంపిడిఓ జి.ఉమాసుందరి, రంకుహను మంతుపురం సర్పంచ్ ఎన్ని మన్మదరావు, మోడీ భాస్కరరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి : మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర – పలాస : వైసీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 16వ వార్డులో రోడ్డు, డ్రైనేజీ నిర్మానానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. 4 లక్షల రూపా యలతో 70 మీటర్లు సిసి రోడ్డు, 2 లక్షల రూపాయలతో 165 మీటర్లు డ్రైనేజీ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు బొర క్రిష్టారావు, మీసాల సురేష్, మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్, డి.ఈ బి.హరి, ఎ.ఇ అవినాష్, వైసీపీ నాయకులు డబ్బీరు భవానీ, యుగంధర్‌లు పాల్గొన్నారు.

14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర – సీతంపేట : మండల కేంద్రంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించబడును అని గ్రంథాలయ అధికారి బి గణేష్ బాబు తెలిపారు. 14వతేదీన బాలల దినోత్సవం పురస్కరించుకొని, 15న పుస్తక ప్రదర్శన, 16న ఎస్ ఆర్ రంగనాథన్, పోతారి నాగ భూషణం, అయ్య%శీ%కి వెంకట రమణను స్మరించు కొనుట, 17 కవి సమ్మేళనాలు, రచయితలు సందేశాలు, 18న పాఠశాల విద్యార్థనిలు, విద్యార్థులతో చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు, క్రీడ పోటీలు నిర్వహించడం, 19 నదిశా చట్టంపై మహిళలకు అవగాహన కల్పించడం, 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం, డిజిటల్ గ్రంథాలయం పై అవగాహన అదే విధంగా ఈ గ్రంథాల వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రియులు ఉద్యోగులు ప్రజలతో మెంబర్షిప్ చేర్పిస్తామని తెలిపారు.

నారా లోకేష్ పాదయాత్రను ప్రజలు స్వాగతిస్తున్నారు

విశాలాంధ్ర – రణస్థలం : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చే ఏడాది జనవరి 27 నుంచి కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేయడానికి నిర్ణయించుకోవడం ప్రజలు స్వాగతిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం మాజీ డైరెక్టర్ ఎచ్చెర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు అభిప్రాయ పడ్డారు. పాదయాత్రపై లోకేష్ నిర్ణయం చరిత్ర సృష్టిస్తుందని రాష్ట్రం ఉన్న ప్రజా సమస్యలు ప్రత్యక్షంగా చూడడానికి ఈ పాదయాత్ర ఎంతో ఉపయోగపడుతుందని, సరైన సమయంలో ధైర్యం తమైన నిర్ణయం తీసుకోవడం మంచి శుభపరిణామని అన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల్లో ఆత్మ ధైర్యాన్ని నింపుతారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.

ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : సీపీఐ

విశాలాంధ్ర – టెక్కలి : ప్రధాని మోడీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా నిరసన తెలుపుతారనే ఉద్దేశంతో సీపీఐ పార్టీ నాయకులను ప్రభుత్వం ముందస్తు అక్రమంగా నిర్బంధించింది. శుక్రవారం టెక్కలి నుండి విశాఖపట్నం బయలుదేరిన సీపీఐ, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. సీపీఐ టెక్కలి నియోజకవర్గం నాయకులు ఎడ్ల గోపి, ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, అఖిలభారత యువజన సమైక్య టెక్కలి నియోజవర్గ నాయకులు ప్రభుదేవ్ బెహరాలను టెక్కలి ఎస్ఐ 2 గోపాలరావు ఆధ్వర్యంలో పోలీసులు అక్రమంగా నిర్బం దించారు. మోడీ 8 ఏళ్ల పాలనలో కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మిక హక్కులను హరించారని సీపీఐ నాయకులు అన్నారు. మోడీ పాలనలో పేదలు మరింత పేదల గాను, ధనికులు మరింత ధనికులు గాను మారారని ఆరోపించారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా విశాఖ రైల్వే జోన్, వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి గొనుల కేటాయింపు వంటి చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నడిపించాలని, విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర – శ్రీకాకుళం రూరల్ : మండలం స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యక్రమంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఖరీఫ్ కాలానికి సంబంధించి 14450 మంది రైతులను 17208 ఎకరాలో పంట నమోదు చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. 15227 ఎకరాలకు 11900 మందికి ఈకెవైసీ 90శాతం చేయడం జరిగిందని తెలిపారు. రబీ సీజన్ కు అవసరమైన అవరాలు మినుము, పెసర విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో ఉంచడం జరిగిందని చెప్పారు. మొక్కజొన్న, రాగి విత్తనాలు కూడా అవసరమైన వారికి అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అహ్వానితులు అంబటి శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ మూకళ్ళ తాతబాబు, ఎంపీడీవో రఘు, తహశీల్దార్ ఎన్. వెంకట్రావు, వ్యవసాయాధికారి ఎం.ఉషాకుమారి, పశు వైద్యాధికారి దిలీప్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

విశాలాంధ్ర – ఎచ్చెర్ల : మండలం లోని జరజాం గ్రామంలో ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది ఆధ్వ ర్యంలో రైతులకి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విదంగా రైతుల క్షేత్రాల్లో పొలంబడి నిర్వహించ డం వలన రైతులకు పంటలపై సమగ్ర విశ్లేషణ చేయడం ద్వారా పంటలలో ఏదశలలో ఏ తెగుళు పురుగులు వస్తాయో వాటిని పూర్తిగా ఖర్చు లేకుండా ఏ విధంగా నివారణ చర్యలు చేపట్టాలో అలాగే పంటలు దిగుబడి ఎలా పెంచుకోవాలో అనే దానిపై పూర్తిగా అవగాహన అనేది వస్తుందని రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అయినా లక్ష్మనాయుడు, కృష్ణ తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జరజామ్ సర్పంచ్ దుంగ దాలి నాయుడు, ఎంపిటీసీ సభ్యులు సీరపు శ్రీరామ్మూర్తి, తిరుపతిరావు, గొలివి రామకృష్ణ పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిధుల గోల్‌మాల్

- విచారణ చేసి చర్యలు తీసుకోవాలి - కలెక్టర్‌కు క్రీడా కారులు వినతి

విశాలాంధ్ర – శ్రీకాకుళం : షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా (ఎస్‌బీఏఎస్‌డీ) అదినం లో ఉన్న ఇండోర్ స్టేడియ ంలో క్రీడాకారుల నుంచి వసూలు చేసిన నిధులు పక్కదారి పడుతున్నాయని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు నక్క రామకృష్ణ, అజయ్, ఖాన్, కింతలి రమేష్, జగన్ లు శుక్రవారం కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కి వినతి పత్రం ఇచ్చారు. క్రీడాకారులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ ఇండోర్ స్టేడియం నిర్మాణం జరిగిందని, ఈ స్టేడియం ఈ అసోసియేషన్ ఆధ్వర్యం లో నడుస్తుందని, క్రీడాకారుల నుంచి ఫీజుల రూపం లో వసూలు చేసిన డబ్బులు ఇష్టాను సారం ఖర్చు చేస్తూ నిధులు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. 120 మంది క్రీడా కారుల నుంచి నెలకు రూ.500 వసూలు తో పాటు జాయిన్ ఫీజు కింద ఒక్కొక్కరు నుంచి రూ.1000లు చొప్పున వసూలు చేసిన లక్షల్లో సొమ్ములు ఈ అసోసియేషన్ ఎలా వాడుతుంది అర్థం కావటం లేదని దానికి సంబంధించి ఎటువంటి ఆడిట్ లు కూడా లేకపోవటం వలన ఇష్టాను సారంగా ఆ నిధులను పక్క దారి పట్టిస్తూ అవకతవకలకు పాల్పడుతున్నారన్నారు. క్రీడా కారులకు కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా ఒక సమయపాలన లేకుండా అసోసియేషన్ ఇష్టానుసారం వ్యవహరిస్తుందని, పాత కోడిరామ్మూర్తి స్టేడియం లోని కొన్ని వస్తువులను కూడా పక్కదారి పట్టించారని కలెక్టర్‌కు తెలిపారు. దీని మీద విచారణ చేపట్టి తప్పు జరిగితే అసోసియేషన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ స్టేడియం నిర్వహణ వ్యాపార దృక్పథం తో చేసే వారికన్నా సేవా దృక్పదంతో చేసే వారికి ఇస్తే క్రీడాకారులకు మేలు జరుగుతుందని కోరారు.

సచివాలయ ఉద్యోగుల పనితీరు మెరుగుపరుచుకోవాలి

విశాలాంధ్ర – రేగిడి : గ్రామ సచివాలయ ఉద్యోగులు పనితీరు మెరుగుపరుచు కోవాలని రేగిడి ఎంపీడీవో గన్నవరపు కాశీ విశ్వనాథరావు సూచించారు. పెద్ద శిర్లాం సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు విధులకు సకాలంలో హాజరు కావాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ఆదేశించారు. బయోమెట్రిక్ అమలు తప్పనిసరిగా చేయాలన్నారు.సచివాలయ వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.

సీఎం జగన్ తోనే పాఠశాలల అభివృద్ధి

విశాలాంధ్ర – హిరమండలం : పాఠశాలల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హనరెడ్డి తోనే సాధ్యమని పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు. శుక్రవారం మండలంలోని గులుమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.1.7 కోట్లు మనబడి, నాడు– నేడు రెండవ విడత నిధులతో నూతన అదనపు తరగతి గదుల నిర్మాణం, పాఠ శాల ఆధునీకరన పనులకు ఎమ్మెల్యే శాంతి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతు విద్య వల్లే ఎన్నో దేశాలు అభివృద్ధి చెందాయని అలాంటప్పుడు మన రాష్ట్ర ంలో సీఎం జగన్ విద్య కు పెద్ద పీట వేసి పాఠశాల ల రూపు రేఖలు మారుస్తూ అమ్మ ఒడి, విద్యాదీవెన, తదితర పథకాలు పెట్టి విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నారని తెలియ జేశారు. ఈమె వెంట ఎంపీటీసీ బెవర గంగా ధర్, జెఈ ఈ రామారావు, ఎంఈఓ రాంబాబు, సర్పంచ్ సుంకరి కోటేశ్వరరావు, కలమట ఫాల్గునరావు, అల్లు శంకర్ రావు, వి.చిన్నారావు, గ్రామస్తులు వైస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ద్వారా న్యాయసేవలు అందించాలి

విశాలాంధ్ర – కోటబొమ్మాళి : గ్రామాలలో ఉన్న అంగన్వాడీ వర్కర్స్ ద్వారా గ్రామీణ ప్రాం తాలలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయసేవలు అందించాలని స్థానిక జూనియర్ సవిల్ జడ్జి, మండల న్యాయ సేవాసంఘం అధ్యక్షరాలు సి.హరి ప్రియ అన్నారు. శుక్రవారం అమె స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్‌తో కలిసి అంగ న్వాడీ సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయం నుంచి రైతు బజారు వరకు ర్యాలీ నిర్వహించి అమె మాట్లా దుతూ ప్రజల ందరికీ లోక్ అదాలత్‌లు, ఉచిత న్యాయ సహాయము, వివిధ చట్టాలపై అవగా హనను కలిపించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు తేదీ 31 అక్టోబర్ నుండి 13 నవంబర్ వరకు వివిధ కార్య క్ర మాలను నిర్వ హించామని అందులో భాగంగా న్యాయ అవగాహన సదస్సులు, ఇంటింటికి న్యాయ సేవలు కార్య క్రమము నిర్వహించా మన్నారు. ఈ ర్యాలీలో రాజీయే రాజ మార్గము, సత్వర న్యాయం లోక్ అదాలత్ ధ్యేయం, బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు, బాలల విద్య – భవితకు మెట్టు వంటి నినా దాలను చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి పంచాయతీ కార్య దర్శి ఆర్. యోగేశ్వర రావు, న్యాయ వాదుల సంఘ అధ్య క్షులు నరసింహ మూర్తి, కార్యదర్శి వెలమల అప్పల నాయుడు, స్పెషల్ రెండవతరగతి మేజిస్ట్రేట్ సీపాన భాస్కర రావు, ఇంచార్జి సుజాత, సూపె ర్వైసోర్స్ మనో హరి, మణిశ్రీ, ఏజేపీ తిరుపతి రావు, ఏపీపీ హరి ప్రియ, ప్యానెల్ న్యాయవాదులు కృష్ణ మూర్తి, వెంకట రావు, నేతాజీరావు, సీనియర్ న్యాయ వాదులు అర్జున రావు, అప్పలనాయుడు, వెంకటరావు, పల్లి వాసు దేవరావు, వెంకట రావు, నారాయణ రావు, తిరుమల రావు, శ్రీనివాసులు, ధర్మ రావు, పూజారి వాసుదేవ రావు, కోటబొమ్మాళి, కొత్తపేట సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, అధిక సంఖ్యాలో అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి బీజం వేసింది రెడ్డి సామాజిక వర్గ నేతలే



విశాలాంధ్ర – శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఉత్తరాంధ్ర అభివృద్ధి లక్ష్యంగా, విశాఖ పట్నంలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటుకు కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, ఉత్తరాంధ్ర అభి వృద్ధికి స్ఫూర్తిదాతగా నిలిచిన దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా రెడ్డి సామాజక వర్గానికి చెందిన వ్యక్తిలుగా సూపరి చితులని,, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్ అన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా ఉత్త రాంధ్ర అభివృద్ధి ఏకైక లక్ష్యంతో ముందుకు సాగు తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి మాంత్రి కుడని ఆయన తేల్చి చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఆర్థిక వనరులను కొల్లగొట్టేందుకే రెడ్డి సామాజిక వర్గం చెందిన నేతలు కంకణం కట్టుకు న్నారంటూ కొద్ది రోజుల క్రితం విమ ర్శలు చేసిన, మాజీ ఎమ్మెల్యే కూన రవి కుమార్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర ప్రాం తంలో అభివృద్ధి జాడలు కనిపిస్తున్నా యంటే, అది కేవలం దివంగత సీఎం రాజ శేఖర్ రెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాల నలోనే అన్న విషయం.. గుర్తెరగాలని సూచించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, నరసన్నపేట

రేఖా నెం.34/2022-ది తే:08-11-2022ది

బహిరంగ వేలం మరియు టెండర్ నోటీసు

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం, నరసన్నపేట గ్రామ పంచాయితీ నందు దిగువ నుదహరించిన షెడ్యూలు-1లో చూపబడిన, కళ్యాణమండపం, షాపు గదులు 2022-23 సం. నుండి 2024-2025 సం. వరకు 3 సంవత్సరముల కాలమునకు అనగా (తే. 01-12-2022ది నుండి తే. 30-11-2025ది వరకు) బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇచ్చుటకు తే. 17-11-2022ది ఉదయం గం. 11-00 నుండి నరసన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును మరియు షెడ్యూలు-2లో సామాగ్రి సప్లయి చేయుటకు టెండర్లు నిర్వహించబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు దరావత్తు చెల్లించి తే.17-11-2022ది ఉదయం గం. 11-00 నుండి మధ్యాహ్నం గం. 1-00 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యీ దిగువ సంతకందారునిచే గాని లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం. 3-00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును మరియు బహిరంగ వేలం పాటలలో పాల్గొనదలచినవారు గుత్త వివరమునకు ఎదురుగా చూపిన ఏక మొత్తమునకు గల సాల్వేన్సి ధృవపత్రం దాఖలుచేసి, వేలం దరావత్తు చెల్లించి వేలం షరుతులకు లోబడి వేలం పాటలలో పాల్గొనవలెను.

షెడ్యూలు-1

వ.నెం.	లీజు వివరములు	లీజు కాలము	ధరావత్తు	సాల్వేన్సి ధృవపత్రం విలువ
1)	గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందుగల షాపు నెం.1 నుండి 15 షాపు గదులు షాపు నెం.10 మినహా (రోస్టర్ కేటగిరి ప్రకారం)	(2022-2023 సం. నుండి 2024-2025 సం. వరకు)	రూ.30000/-	రూ. 50000/-
2)	నాగేశ్వర గ్రంథాలయం ప్రక్కన గల షాపు నెం. 16,17,18,19, & 21న షాపు గదులు (రోస్టర్ కేటగిరి ప్రకారం)	(2022-2023 సం. నుండి 2024-2025 సం. వరకు)	రూ.30000/-	రూ. 50000/-
3)	బజారు నందు గల షాపు నెం.20 (రోస్టర్ కేటగిరి ప్రకారం)	(2022-2023 సం. నుండి 2024-2025 సం. వరకు)	రూ.30000/-	రూ. 50000/-
4)	గ్రామ పంచాయతి కళ్యాణ మండపం (IDSMT Funds)	(2022-2023 సం. నుండి 2024-2025 సం. వరకు)	రూ.100000/-	రూ. 100000/-
5)	గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందుగల షాపు నెం. 3,5,9,10,11,14,15 గదులు (IDSMT Funds) (రోస్టర్ కేటగిరి ప్రకారం)	తే.01-12-2022ది నుండి తే.31-03-2023ది వరకు)	రూ.1000/-	రూ. 50000/-

షెడ్యూలు-2

6)	గ్రామ పంచాయతి కార్యాలయమునకు ఇనుపు బీరువాలు	2022-2023 సం.	15 దినములు	టెండరు ధరావత్తు రూ.1000/-

బహిరంగ వేలం పాటలను, టెండర్లను గ్రామ పంచాయతి ఎట్టి కారణము చూసి గాని, చూపకుండా గాని, వాయిదా వేయుట గాని, రద్దుపరుచుట గాని, ఆమోదించుట గాని, లేదా నిరాకరించుట గాని పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతీకి, అందులకు సంబంధించిన అధికారులదై యుండును షాపుల రోస్టర్ కేటగిరి యీ కార్యాలయ నోటీసు బోర్డు నందు అతికించడమైనది. పూర్తి షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనివేళలయందు అడిగి తెలుసుకోవలెను.

//సం.// కొత్తపల్లి సింహాద్రి
కార్యనిర్వహణాధికారి
(పంచాయతి కార్యదర్శి)
గ్రామ పంచాయతి, నరసన్నపేట

దోమపోటుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ, జెడ్‌పీటీసీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఖరీఫులో వరి పంటకు సుడిదోమ వల్ల మండలంలో చాలా గ్రామాల్లో రైతులు నష్టపోయారని వారికి వ్యవసాయాధికారులు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం కొత్తపేట రైతుభరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుడిదోమ నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వ్యవసాయాధికారులు వివరించారు. రబీ పంటలలో యాజమాన్య పద్ధతులు, ఖరీఫ్ ధాన్యం కొనుగోలు, వీఏఏలకు శిక్షణలపై చర్చించారు. అంతకుముందు జిల్లా రిసోర్స్ సెంటర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ త్రినాథ స్వామి, డీఏఏటీటీసి సైంటిస్ట్ పి. వెంకటరావుతో కలిసి మండలంలో సుడిదోమతో నష్టం జరిగిన పంట పొలాలను సందర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతుభరోసా అడ్వైజరి కమిటి సభ్యులు కవిటి రామరాజు, కవిటి నర్సిమప్పుడు, స్థానిక వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లి రహదారికి శంకుస్థాపన

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం మామిడిపల్లి గ్రామానికి వెళ్లే సుమారు 2 కిలోమీటర్ల పొడవైన రహదారి నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఇందుకు ఎఎంసి నుంచి 48లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో స్థానిక ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, సర్పంచ్ పాతిన శేషగిరిలతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ విజయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు మౌళిక సదుపాయాల కల్పనకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దున్న మాధవరావు, కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, గొరకల లింగరాజు, బొడ్డు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయ నిర్మాణాలను వేగవంతం చేయండి : ఎంపీడీవో

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలో గల 38 గ్రామపంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత క్రమంలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు. వెల్నెస్ సెంటర్లు, బల్కుమిల్ సెంటర్లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరావు, జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, గుత్తేదారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత క్రమంలో చేపట్టిన ప్రభుత్వ సముదాయాల నిర్మాణాలను వేగవంతం చేయా లని ఆయన సూచించారు. కార్యక్రమంలో రైతుభరోసా జిల్లా అడ్వైజరి కమిటి సభ్యులు కవిటి రామరాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామసభ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని ఇద్దివాని పాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ ఇచ్ఛాపురం సబ్ డివిజన్ టీం లీడర్ వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నీరు, పారిశుధ్య కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు 50 శాతం మహిళలు, 25శాతం పంచాయితీ మెంబర్లు, 25 శాతం వెనుకబడిన బలహీనవర్గాల వారు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి అందజేయటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్యాన్ని డిసెంబర్ 31 తేదీ నాటికి పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ స్థాయిలో ఈ కార్యక్రమాల బాధ్యతను నీరు,పారిశుద్ధ్య కమిటీలు సభ్యులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర-మందస : మందసలో నివశిస్తున్న సవర కోటేశ్వరరావు (10వ తరగతి విద్యార్థి) అదృశ్యమయ్యారని మందస పోలీసులు తెలిపారు. పోలీసులు, విద్యార్థి తండ్రి సవర క్రిష్టారావు అందించిన వివరాల ప్రకారం మందస జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సవర కోటేశ్వరరావు ఈ నెల 7వ తేదీన ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. ఇంటి నుంచి వెళ్లినప్పుడు కోటేశ్వరరావు నీలం రంగు షర్టు, నలుపురంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, సుమారు 5 అడుగుల ఎత్తు కలిగి ఉంటాడని తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు సవర కృష్ణారావు సెల్ 7702844518కు సమాచారం అందించాలని కోరారు.

తాగునీటి కలుషితంతోనే విద్యార్థులకు అస్వస్థత

ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెసి రెడ్డి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీకాకుళం ఐటి క్యాంపస్‌లో విద్యార్థుల అస్వస్థతకు తాగునీటి కలుషితం కావడమే కారణమని ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేసిరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం ఇక్కడ క్యాంపస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి క్యాంపస్ లో ఉన్న నాలుగు తాగునీటి బోర్లలో ఒక బోరు నీరు తాగేందుకు వినియోగించరాదని లేబ్ పరీక్షల్లో తేలింది అన్నారు. ఈ బోరు నీటి వల్లనే విద్యార్థులకు అస్వస్థతకు కారణమైందని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించిడంతో పాటు 20 బెడ్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక్కడ క్యాంపస్ లో ఈ ఏడాది కొత్తగా తరగతులు ప్రారంభించిన ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మంచాలు, బెడ్‌లు తదితర వాటిని సమకూరుస్తున్నామని చెప్పారు. బోధన సిబ్బంది కొరతను అధిగమించేందుకు ఆంధ్ర యూనివర్సిటీ సీనియర్ ఫ్యాకల్టీతో గెస్ట్ లెక్చర్లు ఇప్పిస్తామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ల్యాబ్, పరికరాలను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఆర్జీయూకేటి పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటి క్యాంపస్లో మిగులు సీట్లు భర్తీకి ఈనెల 14వ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. స్పోర్ట్స్ కోటాలో సీట్ల భర్తీలో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు చెప్పారు. జాతీయ రహదారి నుంచి ఇక్కడ ట్రిపుల్ ఐటి క్యాంపస్కు వచ్చే రోడ్డును మెరుగుపరచాలని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తొలుత ఆయన అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సత్యనారాయణ, అకాడమిక్ డీన్ మోహన్ కృష్ణ చౌదరి పాల్గొన్నారు

భవన నిర్మాణాలు పూర్తి చేయండి

ఎంపీపీ నడుపూరు శ్రీరామూర్తి.

విశాలాంధ్ర-నందిగాం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీపీ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ పాలన ప్రజలకు మరింత చేరువవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో భాగంగా సచివాలయాల్లో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, బల్క్ మిల్క్ సెంటర్లు, వైద్యశాఖ భవనాల పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ప్రభుత్వం త్వరలో నిధులు విడుదల చేయనున్న దృష్ట్యా పనులు పూర్తి చేయాలని కోరారు. సిమెంటు, ఇసుక విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హెచ్ వి రమణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఇంజనీరింగ్ అధికారి సంతోష్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్ కూర్మారావు, సర్పంచులు మండపాల సంజీవరావు, తమరి దేవేంద్రరావు, ఇంజనీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం అంచున విద్యుత్ స్థంభం

విశాలాంధ్ర-అరసవల్లి : స్థానిక వరం గారి వీధిలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న విద్యుత్ స్థంభం కూలిపోవటానికి సిద్దంగా ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. కరెంట్ సరఫరా తీగలు కూడా ఎక్కువ ఉండటంతో అటువైపు వెళ్తున్నవారు ప్రాణాలు గుప్పిట్లో ఉంటున్నారు. ప్రాణ నష్ట ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు సత్వరమే మేల్కొని స్తంభాన్ని మార్చాలని అధిక సంఖ్యలో స్థానికులు కోరుతున్నారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

సర్పంచ్ దూగాన భద్రాచలం

విశాలాంధ్ర-కవిటి : పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్ దూగాన భద్రాచలం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం దూగానపుట్టుగ గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఇరువర్గాలు కొట్లాట... ఆరుగురిపై కేసు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం పాకివలస గ్రామంలో గురువారం రాత్రి జరిగిన కోట్లాలలో అరుగురు పై కేసు నమోదుచేసినట్లు హెచ్‌సీ కె. గణేష్ తెలిపారు. పాకివలస గ్రామంలో ఒక బొప్పడం చెట్టు పండ్లును కోసే విషయంలో పెద్ద మనుషుల సమక్షంలో గొడవ జరుగుతున్నప్పుడు ఇప్పిలి గోవిందరావుతోపాటు మరో ఐదుగురు ఇప్పిలి కృష్ణారావు, తల్లి కరువమ్మ, భార్య చిన్నమ్మడు, తన అక్క పున్నమ్మపై దాడి. చేసి గాయపరిచినట్లు ఇప్పిలి క్రిష్ణారావు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాటర్ గ్యాలరీలో సిల్ట్ తొలగింపు

రెండు రోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు

విశాలాంధ్ర-ఆమదాలవలస : పట్టణానికి తాగునీరు అందించే వాటర్ గ్యాలరీస్ లో షిల్టును రెండు రోజులుగా మున్సిపల్ సిబ్బంది తొలగిస్తున్నారు. అల్మాజీపేట పంపు హౌస్‌కు తాగునీటి నందించే వంశధార నదిలో ఉన్న నాలుగు గ్యాలరీల్లో ఇటీవల వరదలకు పూర్తిగా ఇసుక చేరుకుపోయి ఎప్పటికప్పుడు మోటర్లు మొరాయిస్తు న్నాయి. దీంతో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో అధికారులు షీల్డ్ తొలగించే కార్య క్రమాన్ని చేపట్టారు. రెండు రోజులుగా పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందించలేక పోయారు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ఇటీవల నెల రోజులు వ్యాధులు మూడు మోటార్లు మొరాయించాయి. మొదటి రెండు మోటార్లకు విజయనగరంలో మరమ్మతులు చేయించి నప్పటికీ, శనివారం మొరాయించిన మోటార్ కు చీపురుపల్లి నుంచి మెకానికల్ రప్పించి పనులు చేప ట్టారు. మున్సిపల్ ఏఈ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నాలుగు గ్యాలరీలోని ఇసుకను తొలగిస్తున్నారు. 40 హెచ్పీ మోటర్ సుమారు 100 అడుగుల లోతులో ఏర్పాటు చేశారు. ఇసుక కూరుకుపోవడంతో మోటార్ల మొరా యింపు జరుగుతుంది. సంపులో ఉన్న ఇసుక ను కూడా తొలగిస్తున్నారు. గ్యాలరీలో ఇసుక చేరుకోవడం కారణంగా రెండు రోజులుగా పట్నంలో తాగునీరు అందలేదు. సోమవారం సాయంత్రానికి గ్యాలరీలోని పూడికలు తొల గించారు మంగళవారం నాటి నుంచి యధావిధిగా తాగునీరు అందిస్తామని ఏఈ అప్పలనాయుడు తెలిపారు.

శ్మశాన స్థలంలో కంకర వ్యాపారం

విశాలాంధ్ర-మందస : మందస, బైరిసారంగపురం గ్రామాల మధ్య ఉన్న స్మశాన స్థలం కంకర వ్యాపారానికి నిలయంగా తయా రైంది. ఈ స్మశాన స్థలం వద్ద మందస, బైరిసారంగపురం, ఉమాగిరి గ్రామాలకు చెందిన మృతదేహాలు అంత్యక్రియులు జరిపిస్తుంటారు. ప్రస్తుతం స్మశాన స్థలాన్ని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాంట్రాక్టర్లు కంకర మట్టిని తవ్వి తరిలిస్తున్నారు. లక్షలాది రూపాయలు విలువైన కంకరను ప్రతీ రోజు అమ్మకాలు అక్రమంగా జరుగుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాహాటంగా ప్రొక్లయిన్‌తో కంకరను తవ్వించి లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. స్మశాన స్థలం ఆక్రమించి బాహాటంగా కంకర తరలిపోతున్నప్పటికీ దీనికి బాధ్యులైన ప్రభుత్వ శాఖలు పట్టించుకోవడం లేదు. స్మశాన స్థలం ఆక్రమించి కంకర తవ్వించుకుని పట్టుకుపోతుండడంతో స్థలం ఆనావాళ్లు కోల్పోయింది. స్మశానస్థలం ఆక్రమణకు గురవుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్మశాన స్థం ఆక్రమించి కంకర మట్టిని పబ్లిక్‌గా తరలిపోతున్నప్పటికీ ఈ అక్రమ వ్యాపారానికి అండగా నిలిచి వ్యాపారానికి ప్రోత్సహిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేదలకు జగన్నన్న ఇల్లు అతి పెద్ద స్కాం

టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్

విశాలాంధ్ర-టెక్కలి: జగనన్న ఇల్లు పేరుతో అతి పెద్ద స్కాం నడిపిస్తున్నారని టెక్కలి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ కనితి కిరణ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న జగన్నన్న ఇల్లుకు సంబంధించి భూమి కొనుగోలు, మౌలిక వసతుల కల్పనలో వేలకోట్ల అవినీతి జరిగిందని తెలిపారు. ఈ నెల 12,13,14 వ తేదీలలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నాదెండ్ల మనోహర్ సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఇల్లు-పేదలందరి కన్నీల్లు అనే కార్యక్రమం ద్వారా జగన్నన్న మోసం అనే నినాదంతో సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 28.30 లక్షల ఇల్లు నిర్మిస్తామని చెప్పి మొదట విడతగా 15.10 లక్షల ఇల్లు జూన్ 2022 కి పూర్తి చేస్తామని అన్నారు కానీ జూన్ దాటి ఐదు నెలల గడుస్తున్నా రాష్ట్రం లో ఒకలక్ష యాభై వేల ఇల్లు మాత్రమే పూర్తి చేసారని తెలిపారు. ఈ ఇళ్ల నిర్మాణం కోసం 68వేల677ఎకరాల భూమిని 23 వేల500 కోట్ల తో కొనుగోలు చేసారని అలాగే మౌలిక సదుపాయాల కోసం 34 వేల కోట్లు ఖర్చు చేసినట్లుగా చెప్పారని కానీ ఏ ప్రాంతంలో కూడా జగనన్న కాలనిలలో కనీసం రోడ్డు,డ్రైనేజీ, వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ దయనీత పరిస్థితి ని సోషల్ మీడియా వేదికగా 12,13 తేదీలలో రాష్ట్ర ప్రజలకు తెలియజేసి 14 వ తేదీన సోషల్ ఆడిట్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం టెక్కలి నియోజకవర్గ నాలుగు మండలాల లో జనసేన నాయకులు,కార్యకర్తలతోను జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జనసేన నాయకులు గవరయ్య రమేష్, శ్రీను, హరి, చిరంజీ, గురయ్య, గణపతి, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందాపురం పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం గోవిందపురం పంచాయతీలో సర్పంచ్ రేయ్యి రామిరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్యం పనులు ముమ్మరంగా నిర్వహించారు. అలాగే పంచాయతీ హెమ్లెట్ గ్రామమైన సవరపేటలో కాలువల్లో పూడిక తీయించారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తను ఎట్టివేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధి రెయ్యి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సనపల ఢిల్లీశ్వరరావు, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఐటీడీఏ స్థాయి క్రీడా పోటీలు : పీఓ నవ్య

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో ఈనెల 15వ తేదీ నుండి ఐటీడీఏ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించబడ తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నవ్య తెలిపారు. మొదటగా ఈనెల 12వ తేదీన ఏటిడబ్ల్యూఓ క్లస్టర్ స్థాయిలో ఐటీడీఏలో క్రీడలు నిర్వహించ బడతాయని, 15వ తేదీన ఐటీడీఏ స్థాయిలో క్రీడలు నిర్వ హించబడతాయని తెలిపారు. ఈవెంట్స్ వాలీబాల్, కబాడీ, కోకో కోకో, సెటిల్ బ్యాట్మెంటన్, 100, 200,800, 1500 మీటర్లు పరుగు పందేలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లాంగ్ జంప్, హై జంప్, డిస్కత్రో, షాట్ పుట్ మొదలుగు క్రీడలు నిర్వహించబడనని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

కారిగుడా రోడ్‌ను మాజీ ఎమ్మెల్యే కలమట పరిశీలన

విశాలాంధ్ర-కొత్తూరు : వైసీపీ ప్రభుత్వం అధికారం లొకివచ్చిన తరువాత తారు రోడ్ కు మట్టి రోడ్ కు తేడా లేకుండా పోయిందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ అన్నారు. శుక్రవారం ఆయన మండలం పరిధి కారిగూడ రోడ్ ను పరిశీలించారు. ఈ రోడ్ ను ప్రధాన ఆర్‌అండ్ బిరోడ్‌తో కలుపుతూ. తారురోడ్ నిర్మాణం తెలుగుదేశం పాలనలో జరిగిందని, ఇప్పుడు ఈ రోడ్ మట్టి రోడ్ గా కనిపిస్తుందన్నారు. ఇదే కాదు గిరిజన ప్రాంతాల్లో ఉన్న చాలా రోడ్లు పరిస్థితి ఇలాగే ఉందని, ఇవేవీ ప్రభుత్వానికి పట్టవని కలమట అన్నారు. ఆయన వెంట టీడీపీ స్థానిక నాయకులు సీతారాం, కమలాకర్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-రణస్థలం : మండలలో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ముందుగా శుక్రవారం ఎంపీపీ పిన్నింటి సాయి, సర్పంచ్ బి రమణ, ఎంఈఓ త్రినాధ రావు, గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి 20 వరకు శాఖా గ్రంథాలయం రణస్థలంలో వారోత్సవాలు జరుగుతాయన్నారు. మొదటిరోజు జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేయడం జరుగుతుందని, రెండవ రోజు పుస్తక ప్రదర్శన, మూడవరోజు గ్రంథాలయ పితామహుడు స్మరించుకోవడం, నాలుగవ రోజు చిత్రలేఖనం పోటీలు, ఐదవ రోజు వ్యాసరచన పోటీలు, ఆరవ రోజు రంగవల్లిక పోటీలు, ఏడవ రోజు ముగింపు కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రైతు సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర-భామిని : మండలస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం వ్యవసాయ అధికారి కొర్ను సింహాచలం, సలహా మండలి సభ్యురాలు వలురౌతు రమణమ్మ అధ్యర్వంలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ అప్పారావు, పార్టీ అధ్యక్షులు తోట సింహాచలం, వైస్.ఎం.పి.పి బోనగడ్డి ధర్మారావు, జెడ్.పి.టి.సి బొడ్డేపల్లి చిన్నమ్మి,మజ్జి మోహనరావు, బొడ్డేపల్లి ప్రసాదరావు హార్టికల్చర్ యార్రన్న తదితరులు పాల్గొన్నారు.

అందరివాడు అంబేద్కర్ : మాజీ ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-నరసన్నపేట : భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ అందరివాడని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం మండ లంలోని బాడాం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అయిన అంబే ద్కర్ అందరికీ సమ న్యాయం నినాదంతో ప్రజల మనస్సుల్లో చిర స్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్, జోల గోవిందరావు, విగ్రహ దాతలు, బొట్ట నర్సింహమూర్తి, టిడిపి ప్రతినిధులు, భైరి భాస్కరరావు, మాదిన నల్లాన వెంకట శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు పూర్తిచేసి అందించండి

ప్రత్యేకధికారి భవానీశంకర్

విశాలాంధ్ర-మెళియాపుట్టి : గ్రామాలలో ప్రభుత్వ సంబంధ భవన నిర్మాణాలు చేపట్టి పూర్తయిన వాటిని తమకు అందించాలని మండల ప్రత్యేకధికారి టీ. భవాని శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్ జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో పలు పంచాయతీల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణ ప్రక్రియలో భవన నిర్మాణాలు పూర్తయిన వాటిని అందివ్వాలన్నారు. వాటి ఆధారంగానే ఎస్టిమేట్ వేయడం జరుగు తుందని తెలియజేస్తూనే, పనులను వేగవంతం చేయాలన్నారు. దీనిపై పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటికే అప్పులు చేసి మరీ భవన నిర్మాణాలు చేపట్టి నప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు సకాలంలో జరగకపోవడం వల్ల తదుపరి పనులు చేయలేకపోతున్నామని పలు సమస్యలను మండల అధికారులు దృష్టికి తీసుకొని వచ్చారు. దీని పై ఎంపిడిఓ చంద్రకుమారి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ మండలంలో సందర్శించే సమయం లో పై సమస్యలను గూర్చి తెలియ జేయడం జరిగిందని తెలియజేస్తూనే బిల్లులు కొద్ది రోజుల్లో వస్తాయన్నారు. కావున సత్వరమే భవనాలను పూర్తియిన భవనాలను అందివ్వాలని సూచించారు. ఈ సమావేశంలో వారితో పాటు తహశీల్దారు సరోజిని, ఎంపిడిఓ చంద్రకుమారి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారీ అగ్ని ప్రమాదం : 20 పూరిళ్లు దగ్ధం



విశాలాంధ్ర-పోలాకి : మండలం గుప్పెడుపేట గ్రామంలో శుక్రవారం ఉదయం 12 గంటల సమయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 45 ఇళ్లకు ప్రమాదం సంభవించగా సుమారు 25కు పైగా పూరి గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అంతేకాకుండా నరసన్నపేట, పోలాకి మండలాల రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ప్రమాద సమయంలో స్థానిక పూరి గుడిసెలో నివాసముంటున్న మత్స్యకార కుటుంబాలు తమ వృత్తిలో భాగంగా ఇళ్లకు తాళాలు వేసుకుని సముద్ర వేటకు వెళ్లడంతో ప్రాణ నష్టం తప్పింది.

అగ్ని ప్రమాదభాధితులకు కృష్ణదాస్ పరామర్శ.. మండలంలోని గుప్పెడుపేటలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకున్న అగ్ని ప్రమాద ప్రాంతాన్ని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. బాధితులను అన్ని విధాలుగా ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని కృష్ణదాస్ స్పష్టం చేశారు. వీరికి తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 5వేలు చొప్పున అందజేశారు. ఆర్టీఓ బొడ్డేపల్లి శాంతి, తహశీల్దార్ శ్రీరాములుతో ఘటనా స్థలం సమీపంలో బాధితులకు తాత్కాలిక పునరావాసానికి ఏర్పాట్లు చేశారు. అలాగే వారికి వారం రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను కూడా సరఫరా చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్‌తో, కృష్ణదాస్ ఫోన్లో మాట్లాడారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, నరసన్నపేట డిటి, వీఆర్వో ప్రమీల, అప్పలచారి రమణమూర్తి పలువురు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ అకాడమిక్ డీన్‌గా మోహన్‌కృష్ణ చౌదరి

విశాలాంధ్ర- ఎచ్చెర్ల : శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో అకాడమిక్ డీన్‌గా కే.మోహన్‌కృష్ణ చౌదరి నియమితులయ్యారు. ఇక్కడ క్యాంపస్లో మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మోహన కృష్ణ చౌదరిని అకాడమీగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరలో ఆయన పరిపాలనాధికారిగా కూడా వ్యవహరించారు.

సీఎన్జీ సెగ్మెంటులోకి టయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : తన కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) సీఎన్జీ సెగ్మెంట్లోకి ప్రవేశించినట్లు టీకేఎం సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. తద్వారా టయోటా గ్లాంజాస్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగ దారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తుందన్నారు. కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ చౌకైన ఆప్షన్లను అందిస్తుందని, టయోటా ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలపై స్పష్టమైన దృష్టి సారిస్తుందన్నారు. తాము అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్లు టయోటా గ్లాంజా, అర్బన్ క్రూయి జర్ హైరైడర్ కోసం సీఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నామని చెప్పారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-సోంపేట : ఈనెల 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ మండలం బారువ శాఖా గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి ఎం.ధర్మారావు తెలిపారు. ఈ మేరకు ఆహ్వానాలు అందిస్తున్నట్లు తెలిపారు. 20వ తేదీ వరకు జరగనున్న వారోత్సవాలను పాఠకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జూనియర్ కళాశాలలో మైనార్టీ దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ మైనార్టీ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. మైనార్టీ నేత దేశ మొదటి విద్యాశాఖా మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ కె.సత్యన్నారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ హరిప్రసాద్, పి.ఓలు రామినాయుడు, ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట మోసం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మలేషియాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మందస మండలం చిన్నబాహడపల్లి గ్రామానికి చెందిన పి.సంతోష్ అనేక వ్యక్తి 8 మంది ఒక్కొక్కరి దగ్గర 90వేల రూపాయలు చొప్పున్న మోసం చేసి తీసుకున్నారు. వారికి మలేషియా టూరిజం వీసా ఇచ్చి మోసం చేశారని, బాధితులు మోసపోయి తిరిగి ఇండియాకు వచ్చారు. బాధితులు పూటి అచ్చుతరావు, కుమ్మరి నారాయణ, ఆర్.శ్రీనివాస్, డి.కేశవరావు, టి.మురళీ, రెల్ల శ్రీనివాసరావులు శుక్రవారం వజ్రపుకొత్తూరు పోలీసులు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వజ్రపుకొత్తూరు ఎస్.ఐ మధుసూధనరావుకు వివరణ కోరగా బాధితుల నుంచి ఫిర్యాదు అందిందని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

14న ఐటిఐ అప్రెంటిస్ మేలా

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎచ్చర్ల ప్రభుత్వ ఐటిఐ లో ఈనెల 14న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేలా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కేఎస్ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో ఐటిఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఆధార్ కార్డుతో పాటు 14న ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే అప్రెంటిస్ మేలాకు హాజరు కావాలన్నారు. ప్రముఖ కంపెనీలు హాజరువుతాయన్నారు. ఈ అప్రెంటిస్ మేళాను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివారాల కోసం ఫోన్ నెంబర్లు 9441930405 98499 88879 కు సంప్రదించాలన్నారు. అలాగే అదే రోజు షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ (ఎస్ ఎస్ సి) కడపలో ఉద్యోగాల భర్తీకి జాబ్ మేలా కూడా జరుగుతుందన్నారు.

ఓటీఎస్ ఇళ్ల పట్టాలు పంపిణీ



విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మేఘవరం పంచాయతీలో, శుక్రవారం ఓటీఎస్ ఇళ్ల పట్టాలను, మేఘవరం పంచాయతీ సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సూరాడ రాజారావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మత్యకార సంఘం అధ్యక్షుడు సూరాడ జోగారావు, వైకాపా ఇంచార్జ్ గంట ఈశ్వర రావు, మేఘవరం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మంకు సింహాచలం, విఆర్వో సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఉచిత వైద్య శిబిరాలు ప్రజలు వినియోగించుకోవాలని సంతబొమ్మాళి సర్పంచ్ కలింగపట్నం లక్ష్మీ అప్పారావు, ఎంపీటీసీ దూబ లక్ష్మీ వేణుగోపాల్ రాజ్ అన్నారు. శుక్రవారం సంతబొమ్మాళిలో, రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు తనికీలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సంతబొమ్మాళి పిహెచ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని విశాఖ పర్యటనకు నిరసన

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్ : ప్రధాని విశాఖపట్నం పర్యటన సందర్భంగా పిసిసి పిలుపు మేరకు శుక్రవారం నిరసన కార్యక్రమం ఇందిరా విజ్ఞాన్ భవన్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకుండా ఏఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించకుండా కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వరంగ సంస్థలను బడా పారిశ్రామి వేత్తలకు కారుచౌకగా కట్టబెట్టి రాష్ట్రాన్ని నిర్వీర్యం చేయాలనుకుంటున్నా కేంద్ర ప్రభుత్వానికి అందుకు సహకరిస్తున్న ప్రాంతీయ పార్టీలు రానున్న రోజుల్లో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సనపల అన్నాజీరావు, దేశేళ్ల గోవింద మల్లిబాబు, అంబటి కృష్ణారావు, రెల్ల సురేష్,బస్వా షణ్ముఖరావు, బొత్స రమణ, దాలయ్య, అప్పారావు, కెవిఎల్ఎస్ ఈశ్వరి, దంత త్రినాథరావు, లఖినేన సాయిరాం వి.శాంతారావు, మంత్రి నరసింహమూర్తి, ఆబోతుల వెంకట్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.